


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 1 మార్చి 2025 11 పేజీలు

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే



సూర్య కరీంనగర్ ప్రతినిధి

- బ్యాలెట్ బాక్స్‌లో భవితవ్యం
- విజయం మాదే అంటున్న ప్రధాన అభ్యర్థులు
- ముగ్గురి మధ్య తీవ్ర పోటీ
- మార్చి మూడున కౌంటింగ్
- ఎవరి లెక్కల్లో వారి అంచనాలు
- ఉపాధ్యాయ నియోజకవర్గం ఎవరి పరమో!?







ఎమ్మెల్సీ పోలింగ్ ఘట్టం పూర్తయ్యింది. ఇక ఓట్ల లెక్కింపే తరువాయి. విజేతలు ఎవరో.. పరాజితులు ఎవరో మార్చి మూడో తేదీన తేలిపోనుంది. అయితే ఈ విజయావకాశాలపై బరిలో ఉన్న అన్ని ప్రధాన అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గురువారం జరిగిన కరీంనగర్ ,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపైనే జోరుగా విశ్లేషణ నడుస్తోంది. ఫలితాల మాట ఎలా ఉన్నా ప్రధాన పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గట్టి పోటీనే ఎదుర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ ,బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.కాంగ్రెస్ నుండి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,బీజేపి నుండి చిన్నమలై అంజి రెడ్డి,బీఎస్పీ పార్టీ మద్దతుతో ప్రసన్న హరికృష్ణ పోటీలో ఉన్నారు.వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా యాదగిరి శేఖర్ రావు,సర్దార్ రవీందర్ సింగ్,ముస్తక్ అలీ గట్టి పోటీ ఇచ్చారు.ఇదిలా ఉండగా ఉద్యోగులు, యువతలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత లేదని నిరూపించుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ శక్తికి మించి కష్టపడాల్సి వచ్చింది. హోరాహోరీ జరిగిన ఈ పోరులో ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

2లో

### ఇంటర్ పరీక్షలు
## పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి
- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు
- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ
- సబ్ రిజిస్టర్‌లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ (మిగతా 2లో)





### లక్ష్యానికి అనుగుణంగా
## వస్త్ర ఉత్పత్తి చేయాలి

సూర్య రాజన్న సిరిసిల్ల.

- హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్
- వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ఉత్పత్తి పై సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2లో



### యూరియా బస్తాల కొరతతో
## రైతన్నల అగచాట్లు..

2లో

సూర్య మల్యాల

- అరకొరతో అన్నదాత అవస్థలు.. బస్తాలు తక్కువ... రైతన్నలు ఎక్కువ...
- యూరియా కోసం రైతన్నకు తప్పని తిప్పలు..



# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఓటేసిన ఉద్యోగులు, యువకులు ఎవరి అంచనాల్లో వారున్నారు పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన ఎన్నికల్లో గెలుపు అవకాశాలు ఎవరికీ ఉన్నాయని ఓటేసిన ఉద్యోగులు, యువకులు ఎవరి అంచనాల్లో వారున్నారు.ఈ నియోజకవర్గంలో అభ్యర్థులు ఎవరూ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం లేదని భావిస్తున్నారు.కరీంనగర్ ,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ జిల్లాల్లో పట్టభద్రుల నియోజకవర్గానికి మొత్తం 3,55,159 ఓట్లు ఉండగా అందులో 2,50,106 ఓట్లు (70.42 శాతం) పోల్ అయ్యాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి,బీఎస్పీ అభ్యర్థుల త్రిముఖ పోటీ కారణంగా ఏ ఒక్కరు తొలి ఓటు ప్రాధాన్యతతో గెలిచే అవకాశం లేదు. రెండవ ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేలా ఉంది. ఈ ఎన్నికల్లోనూ గెలుపు తమదే అనే ధీమా ప్రధాన పార్టీల్లో వ్యక్తం అవుతోంది.

**ఉపాధ్యాయ నియోజకవర్గం ఎవరి పరమో!?**

ఉపాధ్యాయ నియోజకవర్గంలో నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 27088 మంది ఓటర్లు ఉండగా 24,895 ఓట్లు (91.90 శాతం) పోల్ అయ్యాయి. ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో పోలింగ్ జరగడం దేనికి సంకేతం, ఏ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థికి అనుకూలం అనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. హోరాహోరీ జరిగిన ఈ రెండు మండలి స్థానాలపై గెలుపు తమదంటే తమదనే విశ్వాసం మూడు వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ఇందులో ఎవరి అంచనాలు నిజమౌతాయో, ఎవరి లెక్కలు తప్పులవుతాయో సోమవారం తేలిపోనుంది.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని,ని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత సమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 17799 మంది, రెండవ సంవత్సరం లో 17763 మొత్తం 35562 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందుకు గాను 37 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ ఎగ్జామ్ కమిటీ మెంబర్లు ఆంజనేయరావు, సత్య వర్ధన్ రావు, శర్మ, మధుమోహన్ రావ్ పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్సెల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు



సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఏ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బస్తాల కొరతతో రైతన్నల అగచాట్లు..

**మల్యాల సూర్య**

మండలం తక్కల్లపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న యూరియా బస్తాల తీవ్ర కొరత ఏర్పడింది.. ప్రస్తుతం రైతులకు వరి పంట పొట్ట దశలో ఉన్నందున రైతులు యూరియాతోపాటు పొటాషియం ఉపయోగిస్తారు.. 12 రోజులకు ఒకసారి ఒక లారీ లోడు యూరియా బస్తాలనుతెప్పిస్తూ సింగిల్ విండో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు వాపోయారు.. శుక్రవారం 174బస్తాలు యూరియా బస్తాలు దిగుమతి చేసుకున్నారు.. కానీ యూరియా సంచులు తక్కువ రావడం రైతులు ఎక్కువగా తరలి రావడంతో క్యూలైన్ లో పాసుబుక్కులను లైన్ లో పెట్టారు. సింగిల్ విండో అధికారులు అరకొరగా యూరియా బస్తాలను తెప్పించడంతో రైతులు వారిపై మండిపడ్డారు. దీంతో స్థానిక రైతులు వచ్చి ఒక్కో రైతుకు ఒకటి రెండు చొప్పున ఇవ్వడం వల్ల దేనికి సరిపోవని రైతులు వాపోయారు.. ఇంతే కాకుండా వచ్చిన బస్తాలు రైతులకు సరిపోకపోవడంతో కొంతమంది రైతులు విని తిరిగి వెళ్లాల్సి వచ్చిందని వాపోయారు. సింగిల్ విండో అధికారులు రైతులకు సరిపోయే యూరియా బస్తాలను తెప్పించి వ్యవసాయ శాఖ అధికారులు ఈ సమస్య పై దృష్టి పెట్టి పరిష్కరించాలని రైతన్నలు కోరుతున్నారు.

# సైన్సుతో జీవితాలు మార్పు చెందుతాయి

**సూర్య, హుజూరాబాద్**

సైన్స్ మన జీవితాలల్లో మార్పు తీసుకుని వస్తుందని, శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. హుజూరాబాద్ పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని న్యూ శాతవాహన, న్యూ కాకతీయ, కృష్ణవేణి, వివేకానంద డిగ్రీ కళాశాల తదితర విద్యాసంస్థల్లో విద్యార్థిని, విద్యార్థులు తాము తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు, పిల్లలు తయారు చేసిన అంశాలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఉత్తమమైన ప్రదర్శనలు చేసిన పిల్లలను ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే పురోగతి

**- మండల విద్యాధికారి: మధుసూదనా చారి**

**సూర్య - మానకొండూర్**



విద్యార్థులు చదువుకుంటే భవిష్యత్తులో పురోగతి ఉంటుందని, లేదంటే అధోగతేనని విద్యార్థులకు మానకొండూర్ మండల విద్యాధికారి మధుసుదనాచారీ సూచించారు. మానకొండూర్ మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు షహనా సుల్తానా పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం పాఠశాల ఆవరణలో జరుగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా పిల్లలు బడికి రాలేని పరిస్థితులున్నా, పాఠశాలకు రప్పించి విద్యను అందించిన సహనా సుల్తానాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయురాలిగా తనకూ జీతం వస్తే చాలనుకున్నా ఈరోజుల్లో విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకోకుండా స్వంత ఖర్చుతో ఓ అదనపు గది నిర్మాణం చేపట్టిందంటే ప్రదానోపాధ్యాయురాలి విశాల హృదయాన్ని అర్థం చేసుకోవచ్చున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంతగానే ఉన్న కాలని పిల్లలు ఫీజు కట్టి పెద్ద చదువులు చదువుకోకపోతే తననూ ఆశ్రయించాలని ప్రదానోపాధ్యాయురాలు హామీ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. దీనికి ముందు ప్రదానోపాధ్యాయురాలి నిర్మించిన అదనపు గదిని మండల విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయురాలు పిల్లలకు, అక్కడి కాలని వాసులకు గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, గర్ల్స్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయురాలు జ్యోతి, విద్యాకమిటీ చైర్మెన్ నూనె మల్లయ్య, జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నిజామోద్దీన్, పిల్లల తల్లీ తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు మార్చి 10

**- ప్రిన్సిపాల్ రఘునాథ్**

**సూర్య బోయినపల్లి**

తెలంగాణ మోడల్ స్కూల్ బోయినపల్లిలో 2025-26 విద్యా సంవత్సరంనకు ఆరవ తరగతిలో గల 100 సీట్లకు 7,8,9,10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశమునకు, మార్చి 10 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ పద మూడవ తేదీన, 6 వ తరగతి వారికి ఉదయం పది గంటల నుండి పన్నెండుగంటల వరకు 7,8,9,10 వ తరగతుల వారికి అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకతలు ఇంటిరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్, కె-యాన్‌ల సహా



యంతో విద్యాబోధన, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,మాథ్స్ ల్యాబ్,అటల్ ల్యాబ్, గ్రంథాలయం, విశాలమైన క్రీడా స్థలం. ఉచిత నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్స్. పూర్తి ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన, ఉత్తమ ఫలితాలు, ఆటపాటలతో పాటు సాంస్కృతి అంశాలతో పాటు వివిధ పోటీ పరీక్షలలో విద్యార్థులను తీర్చిదిద్దుట. వృత్తి విద్యాకోర్సులైన బ్యూటీ అండ్ వెల్నెస్, ఐటీ,ఐటీ ఇ ఎస్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కోర్సులు పూర్తి అయినా వారికి



ఉపాధి కల్పన, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. ఆసక్తి కల వారు http://telanganams. cgg. gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు ఫీజు ఓపెన్ కేటగిరి వారికి 200 రూపాయలు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, పిహెచ్ సి, ఈ డబ్ల్యూ ఎస్, వారు 125 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరను ప్రిన్సిపాల్ రఘునాథ్ కోరారు.

## పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**- అలరించిన విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేలా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ దినోత్సవ వేడుకల్లో వంద మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు సృజనాత్మకతతో తయారుచేసిన సైన్స్ నమూనా పరికరాలు అందర్నీ అలరించాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ వెంకటేష్ సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్ వైజ్ఞానిక రంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటేష్



అభినందించారు.

**- నెహ్రూ నగర్‌లో**

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో 50 మంది విద్యార్థులు తమ సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే గణేష్ తో పాటు ఎస్.ఓ శైలజ,ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, రఫీయుద్దీన్, నందిని, త్రివేణి, కరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**- పెద్దూరులో**

సిరిసిల్ల పట్టణం పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ అందరిని ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ఈ ఎగ్జిబిట్స్ ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని,శాస్త్రీయ వైఖరి పెంపొందదానికి తోడ్పడతాయని, మూఢనమ్మకాలను పారద్రోలడానికి సైన్స్ ఏకైక అస్త్రంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన క్విజ్ ప్రోగ్రాంలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజమల్లు, రవికుమార్, ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి , లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కదర్ల కల్పన, నాగులవీణ, నందాల శంకర్ మరియు విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.



## విశ్వబ్రహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రం లో చందుర్తి గ్రామ గాయ త్రి విశ్వబ్రహ్మణ



సంఘం నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, సంఘం అధ్యక్షుడిగా చిలుముల హన్మయ్య చారి, ఉప అధ్యక్షుడిగా రాజూరి బ్రహ్మచారి, కార్యదర్శిగా రాజూరి రవీందర్ చారి,కోశాధికారి రాజూరి విష్ణు కుమార్ చారి లను నియమిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు, నూతన కమిటీ సభ్యులను గౌరవ అధ్యక్షులు రాజూరి శ్రీకాంత్ చారి శాలువతో సన్మానించారు. నూత`న అధ్యక్షులు హన్మయ్య చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని వేళలాకృషి చేస్తానని సంఘం సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పనిచేస్తానని అన్నారు, ఈ నూతన కమిటీ ఎన్నికలలో గోవిందా చారి, రాజేందర్, మహేష్ సద్గుణ చారి, రఘురామ్, అరుణ్, సందీప్, సాయి కృష్ణలు పాల్గొన్నారు.

## ఘనంగా బద్ది పోచమ్మ బోనాలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం మానాల గ్రామంలోని బద్ది పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వస్తున్న ఆనవాయితీ ప్రకారం శ్రీ శంభు లింగే



శ్వర స్వామివారి కళ్యాణం మరుసటి రోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుల చప్పుల్లతో ఊరేగిం పుగా కుటుంబ సభ్యులతో శంభు లింగేశ్వర ఆలయం పక్కనున్న బద్ది పోచమ్మకు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఇలాంటి కార్యక్రమం చేయడం వలన ప్రజలకు ఎలాంటి కీడులు జరగవనీ, వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారని అక్కడి గ్రామస్తుల నమ్మకం. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, మాజీ సర్పంచ్ అల్లూరి మానస,నాయకులు బాధనవేని రాజారాం,తూం జలపతి,నాయిని రాజేశం, జక్కు మోహన్, జక్కుల లక్ష్మీనారాయణ, తిక్క భూమన్న, జూల దిలీప్, కుల సంఘాలు, గ్రామ పెద్దలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోత్తురులో డ్రైనేజి నిర్మాణం ప్రారంభం

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని పొత్తురు గ్రామంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు గుంటి మహేష్ గారి ఆధ్వర్యంలోడ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందకే కేంద్ర ప్రభుత్వం నిధులను బండి సంజయ్ నిధులను మంజూరి



చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్య క్షులు చక్రాల కార్తీక్, గుంటి అనిల్, రమేష్, మహేందర్, వెంకటేష్, శేఖర్, అనిల్, అరవింద్,రాజు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## భక్తులకు ఉచితంగా 4 లక్షల సబ్బుల పంపిణీ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర





స్వామి సన్నిధిలో ఈనెల 25 నుండి 27 వరకు జరిగిన మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో మెడిమిక్స్ టర్మ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా సబ్బులు, డాబర్ టర్మ్ ఆధ్వర్యంలో పేస్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా సభ్యులను పేస్టులను పంపిణీ చేసిన నిర్వాహకులను భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడిమిక్స్ ఎఎస్ఎమ్ కొండ రామ్మోహన్ రెడ్డి, ఏ ఎస్ ఓ ఆంజనేయులు, టిఎస్ఐ సందీప్, చాంద్ పాషా, రమేష్, శరత్ చంద్ర, టీం సభ్యులు ఉన్నారు.

## వీడలేక... వీడ్కోలంటూ...

**సూర్య ముస్తాబాద్**

చదువులమ్మ ఒడిలో ఒక్కటిగా చేరిన నేస్తాలు వీడలేక వీడ్కోలు చెప్పుకున్నారు. మరిన్ని పెద్ద చదవులు చదివి మెరుగైన భవిష్యత్తును సాధించుకునే దిశగా కష్టమైనా సరే ఇష్టంగానే టాటా చెప్పుకున్నారు. ఎందుకు ముస్తాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికైంది. కళాశాల ఆధ్వర్యంలో ఫేర్ వెల్ డే సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె విజయ రఘునందన్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సునీత,విజయ, నరసింహ,రాజేశ్వర్ రావు,సిహెచ్ రాజు,మురళి,ప్రవీణ్, రాజు, లలిత, మంజుల, విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లలు మృతి

**- రూ. లక్ష వరకు నష్టం**

**సూర్య గంభీరావుపేట**

వీధి కుక్కల దాడిలో 13 మేక పిల్లలు చనిపోయాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... నర్మాలకు చెందిన ఓరగంటి వెంకటి తన మేకల మంద కోసం ఇంటి సమీపంలోనే ప్రత్యేక దొడ్డి ఏర్పాటు చేసుకున్నాడు. రోజు మాదిరిగానే మేకలను అడవికి మేతకు తీసుకెళ్లాడు. ఇంటిదగ్గర దొడ్డిలో ఉంచిన మేక పిల్లలపై 3 వీధి కుక్కలు ఒకేసారి మేకల మందపై దాడి చేసి 13 మేక పిల్లలను చంపాయి. వెంకటి సాయంత్రం వచ్చి దొడ్డిలో చూడగా 13 మేక పిల్లలు చనిపోయి ఉన్నాయి. మేక పిల్లల మృతితో బాధితుడు గుండెలవిసేలా విలపించారు. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని విన్నవించారు.



## వాణినికేతన్ హై స్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట వాణినికేతన్ హైస్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులు తయారుచేసిన 150 ప్రాజెక్టులను ప్రదర్శించారు.అనంతరం ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28న భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. మానవుని మనగడ సైన్స్ పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. భారత ప్రభుత్వము సైన్స్ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, సైన్స్ ఉపాధ్యాయులు రాజు, కళ్యాణి, పద్మ, శాంత, సుమంగళి, ఉష, జలజలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# కన్నుల పండువగా దుబ్బ రాజన్న రథోత్సవ వేడుకలు

**- ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు - వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**- సారంగపూర్ ఎస్సై దత్తాద్రి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు**

**సూర్య సారంగాపూర్**

జగిత్యాల జిల్లాలోనే ప్రఖ్యాత శైవ క్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గుడి చుట్టూ చావ ఊరేగించారు. అనంతరం ఆలయం ముందు ఉన్న రథంపై ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి హరహర మహాదేవ శంభో శంకర అంటూ గుడి చుట్టూ ప్రధాన రహదారిపై రథోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. రథం ముందు ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఐదు రోజులుగా కొనసాగు తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి. పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన మాజీ ఏఎస్ఐ మల్లయ్య తో పాటు పలువురు వేసిన విచిత్ర వేషాధారణ భక్తులను ఆకట్టుకున్నాయి. జగిత్యాల జిల్లా నుండి కాక



ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుండి సుమారు లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్‌లతోపాటు సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి నేతృత్వంలో వివిధ మండలాలకు చెందిన పలువురు ఎస్సైలు జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ దుబ్బ రాజేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అన్నదాన సేవా కార్యక్రమం ఏర్పాటు చేసి నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రధాన ద్వారమైన గాలిగోపురం ముందు నుండి భక్తులను బయటకు వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కోరుట్ల గ్రామానికి చెందిన శ్రీహర్ష తప్పిపోగా జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ పిల్లాడి ఆచూకీ కనుగొని వారి తల్లి విజయకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వద్దిరి అనూష, ఫౌండర్ ట్రస్ట్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, తహసిల్దార్ జమీర్, పోరాండ్ల శంక రయ్య, మాజీ ఎంపీపీ కోలజమున శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ, మాజీ సర్పంచ్ బొడుపల్లి రాజన్న, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సురేందర్, గుర్రాల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్రా రామచందర్ రెడ్డి, నాయకులు ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.









# వ్యాపారులు తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి అజీజ్ పాషా**

**సూర్య జగిత్యాల**

వ్యాపారులు తూకంలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి అజీజ్ పాషా హెచ్చరించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జగిత్యాలలోని రైతు బజార్ ను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా తూకం వేసే బాటుకు బదులు బండలు వాడుతున్న వ్యాపారులకు జరిమానా విధించామన్నారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు తరచుగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. జిల్లాలో సుమారు 80 వే బ్రిడ్జిలు ఉన్నాయని వీటిని కూడా తనిఖీ చేసి మోసం జరిగినట్టు తేలితే వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. 43 విభాగాల వ్యాపారాలు తమ పరిధిలో ఉంటాయని, వీటిలో ముఖ్యంగా సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంక్‌లు, బట్టల దుకాణాలు, బంగారం దుకాణాలు, డిమార్ట్ వంటి కార్పొరేట్ సంస్థలు, తూకం వేసి విక్రయించే ప్రతి వ్యాపారి విధిగా తూకం యంత్రాలను రెన్యూవల్ చేపించుకోవాలని సూచించారు. ఒకవేళ రెన్యూవల్ చేపించుకోకుండా తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలు తప్పవన్నారు. సూపర్ మార్కెట్, ఇతర ప్యాకింగ్ చేసి విక్రయించే వ్యాపారులు ప్యాకింగ్ లైసెన్సు పొందాలన్నారు. అలాగే రెస్టారెంట్లలో ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువగా వాటర్ బాటిల్లు అమ్మితే తమ దృష్టికి ఆదారాలతో సహా తీసుకురావాలని, రెస్టారెంట్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ప్రజలు ఏదైనా కొనుగోల్లు జరిపినప్పుడు తూకంలో మోసపోయి నట్టు గుర్తిస్తే జిల్లా తూనికలు కొలతల శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమార్చన

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో గల మాతా ధనలక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ధార ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరుగుతుంది. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పిస్థారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగుతాయని,దీనికి ఎలాంటి రుసుము లేదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చగలరని, రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అద్యక్షులు పాల్తెపు శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, ఆలయ పర్యవేక్షకులు గట్టు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, వొడ్నాల లత, భారతాల గీత, అర్చన, సంధ్యారాణి, శోభ, అన్నపూర్ణ, జయశ్రీ, గట్టు భారతి, విజయ, తార, పద్మావతి పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- వైద్యులు కే. ప్రశాంత్**

**సూర్య ఎండపల్లి**

ప్రతి నెల 1న నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంజీవని ఆసుపత్రి వైద్యులు కే ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ హాఫీజ్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం సంజీవని ఆసుపత్రిలో ప్రతి నెల 1వ తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ఎండపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో మధుమేహ, బిపి, గుండె సంబంధిత నిర్ధారణ, నేత్ర వైద్య పరీక్షలకి సంబంధించిన సేవలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సరస్వతి విద్యాలయంలో జాతీయ సైన్స్ డే

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం శ్రీ సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రోజు జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి మేధోమథనం తో తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించి వాటి చర్యలను వివరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏదులాపురం దయాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్ సీ వి రామన్ ఎఫెక్టు కాంతిపుంజంను ఆవిష్కరించినందుకు 1930సంవత్సరంలో అతనికి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వరించింది అని అన్నారు. 1986 సంవత్సరం ఫిబ్రవరి 28 రోజున భారత ప్రభుత్వం సర్ సీ వి రామన్ సైన్స్ డేగా ప్రకటించింది అని అన్నారు. ప్రతి సంవత్సరం శాస్త్ర,సాంకేతిక రంగా లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ రోజును జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎదులాపురం పద్మశ్రీ, టీచర్‌లు శ్రీవేధ, తోపారపు రోజ, తోపరపు మమత, మంద సునీత, వేల్పుల లావణ్య, రింకీ నాయక్, కుంట రమ్య, పాకల్ల సోని, మేడిపల్లి దివ్య రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా మనోహర్

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా టి.మనోహర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రాయికల్ మున్సిపల్‌కి గత కొన్ని రోజులుగా కమిషనర్ లేకపోవడంతో స్థానిక మున్సిపల్ మేనేజర్ వెంకటి ఇన్చార్జ్ కమిషనర్‌గా పదవి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా రాష్ట్ర సి అండ్ డి.ఏం.ఏ ఆదేశాల మేరకు ఖానాపూర్ మున్సిపల్‌లో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మనోహర్‌ను రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. దీంతో మనోహర్ రాయికల్ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మేనేజర్ వెంకటి,కార్యాలయ సిబ్బంది నూతన కమిషనర్‌కు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

## ప్రభుత్వ పాఠశాలలో పెన్నులు పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని డబ్బా గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డబ్బా గ్రామ యువకుడు కోటి శ్రీనివాస్ సేవా భావంతో ఉచితంగా పెన్నులు, పరీక్ష ప్యాడులు అందజేశారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికీ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. తమ మిత్ర బృందం పొట్టి నవీన్, సమ్మెట నితీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగం పెల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, వేముల నర్సయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు

## ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి

- ట్రాక్‌పై నిలిచిన బురద మట్టిని కూడా వేగవంతంగా తొలగిస్తున్న బృందాలు
- ఈ పనులు నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు
- ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు
- అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ బృందాలు
- సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ సిఅండ్ఎండి నూనావత్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్ లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనా వత్ బలరాం స్వయంగా పరిశీలించారు. సంస్థ చైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్.డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి చైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలం చేరువ వరకు పరి స్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాక్ పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొల గించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపు లను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వారిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ చైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా ఎన్డీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ మరియు సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణ లో సంస్థ చైర్మన్ ఎన్.బలరాం తో పాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని చైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.

## ఊషన్నపల్లి పాఠశాలలో ఘనంగా సైన్స్ మేళా

### - పాఠశాల పిల్లల్ని అభినందించిన ఎంఈఓ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళా పలువురిని ఆకర్షించింది. పిల్లలు తయారుచేసిన వివిధ నమూనాలు, ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, పెద్దంపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి, తల్లిదండ్రులు, గ్రామస్తులు సైన్స్ మేళాను సందర్శించి, పాఠశాల పిల్లల్ని అభినందించారు. సైన్స్ మేళాలో ఒక చిన్నారి స్టెతస్కోప్ తో ఎంఈఓ గుండె కొట్టుకొనడాన్ని పరీక్షించింది. సైన్స్ మేళాలో జనతా ఫ్రిడ్జ్, కూలర్, టీవీ, అగ్నిపర్వతం, ఇండ్లు, దుస్తుల రకాలు, ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పక్షులు, జంతువులు, చెట్లు, ప్రథమ చికిత్స పెట్టె, అస్థి పంజరం, శ్వాస వ్యవస్థ, మూత్రపిండాలు, జీర్ణ వ్యవస్థ, గాలిమర, విటమిన్లు, గణిత భావనలు, ఆకారాలు, టాన్ గ్రాం మొదలైన నమూనాలను తయారు చేశారు. గాలి ఒత్తిడిని కలుగజేస్తుంది, మాయావర్షం వంటి అనేక ప్రయోగాలు చేసి చూపించారు. భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన శాస్త్రం దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పిల్లల్లో శాస్త్రీయ భావనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పరిసరాల విజ్ఞానం, గణిత సబ్జెక్టులపై పిల్లలకు క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పిల్లలకు త్వరలోనే బహుమతులను ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కె. శ్రీవాణి, తల్లిదండ్రులు పిల్లలు గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.




## మేరు కులస్తులకు రాయితీ రుణాలిచ్చి ఆదుకోవాలి

- మేరు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కీర్తి రాజయ్య మేరు
- పెద్దపల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమాజంలో మనుషులు ధరించే దుస్తులు కుట్టి జీవనం సాగించే మేరు జాతి కులస్తుల జీవనయానం రోజు రోజుకీ కడు దయనీయంగా మారుతోంది. వివిద రకాల దుస్తులు రెడీమేడ్ రూపంలో మార్కెట్‌లో అంగడి సరుకులుగా దొరుకుతుండడంతో దుకాణంలో తాన్‌లను మీటర్‌లుగా కొనుగోలు చేసిన బట్టలు కుట్టి జీవించే మేరు కులస్తుల బతుకులు దుర్భరంగా మారాయి. ప్రభుత్వం మేరు కులస్తులకు రాయితీపై రుణాలను అందించి ఆదుకోవాలని మేరు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు కీర్తి రాజయ్య మేరు కోరారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ మేరు కులస్తుడు కీర్తి శంకరయ్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిద ప్రాంతాలకు జిల్లాకు చెందిన నాయకులు కీర్తి రాజయ్య, మొలుగూరి అశోక్, మొలుగూరి రమేష్, కీర్తి నవీన్, మాడిశెట్టి లింగయ్య, అరిగెల జితేందర్, రాపర్తి నర్సింగం, రాపర్తి రమేష్, వొడ్నాల శ్రీనివాస్, రావుల రవి, గూడెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన చెప్యాల రాజేశ్వరరావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెప్యాల రాజేశ్వర్ రావు (CRR) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఘన సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

## డైరెక్టర్(పిపి) ని కలిసిన ఏపిఎ జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ కొత్తగూడెంలో సింగరేణి డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లను ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ యాదయ్య, గ్రూప్ ఇంజినీర్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన అవసరం

**సూర్య ఎలిగేడు**



కుల, మత, బేధాలు తగవని ప్రజలందరూ సమానమేనని ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, మండల విద్యాధికారి నరేంద్ర చారి అన్నారు. శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి గిర్దవర్, బాబు పంచాయతీ కార్యదర్శి, ఒదేశ్వరి అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గర్రేపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉపన్యాసాలు, సైన్స్ స్కిట్స్, సైన్స్ రంగోలి, క్విజ్ పోటీలతో పాటు సైన్స్ ప్రదర్శన, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కొండయ్య మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక,విజ్ఞాన రంగాలలో విజయం సాధించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని,సాంకేతిక ఆవిష్కరణలు చేసి,శాస్త్రవేతలుగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**- జిఎం జి. దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని మందమర్రి ఏరియా జిఎం జి.దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా లోని ఎల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిండెంట్ స్పెషల్ గ్రేడ్ గా విధులు నిర్వహిస్తున్న ముప్పిరి మధుసూదన్ రావు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న గుజ్జ చందర్‌లు ఈ నెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లా డుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు, ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ కె.మైత్రేయ బందు, జనరల్ మేనేజర్ కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కళాకారుల పాత్ర కీలకం

## - కళాకారుల వేదిక మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక

## - ప్రధాన కార్యదర్శిగా గట్టు మొగిలి - ఉపాధ్యక్షులుగా చందబోయిన సంపత్,చేరుకు సంజీవ్

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో కళాకారుల వేదిక సమావేశాన్ని శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. కళాకారులకు ఐక్యతే శ్రీరామరక్ష ఐక్యతగా ఉంటూ హక్కులు సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోళ్ల కొంరెల్లి తెలిపారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర కీలకమని,గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వమైన తమను గుర్తించి పేద కళాకారులకు ఇళ్లస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన కళాకారులకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని



తెలిపారు.అనంతరం నూతన మండల కమిటీని అందరి సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అన్నాడి మల్లికార్జున్ రెడ్డిని,గౌరవ అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పెనుకుల తిరుపతిని,ఉపాధ్యక్షులుగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన చందబోయిన బోయిన సంపత్ యదవ్ ను,చిగురుమామిడికి చెందిన చెరుకు సంజీవ్ ను,ప్రధాన కార్యదర్శిగా ఇందుర్తి గ్రామానికి చెందిన గట్టు మొగిలిని,సహాయ కార్యదర్శులుగా అందె హన్మయ్య,పులి కిషన్,ఎంర్ర అంజయ్య, డైరెక్టర్లుగా విశ్వనాథుని సత్యనారాయణ,మంద చంద్రయ్య,అందే హన్మయయ్య, అందే రవి,బండారి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బోళ్ల కొంరెల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు, కోశాధికారి అందే స్వామిలు తెలిపారు.నూతన మండల కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సంఘం సభ్యులందరికీ నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి అందే స్వామి,పడాల సత్యనారాయణ, కల్వల చంద్రారెడ్డి,కన్నం భూమయ్య, పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## ధర్మారం ఆలయాన్స్ క్లబ్ అద్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**సూర్య ధర్మారం**



పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలోని మేర సంఘం టైలర్ వృత్తిదారులను శుక్రవారం నాడు ధర్మారం ఆలయాన్స్ క్లబ్ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు స్థానిక సతీష్ టైలర్ షాప్ లో అలయన్స్ జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అమెరికా దేశంలో 1819లో జన్మించిన విలియమ్స్ హెూ అతి చిన్న వయసులో 1845లో కుట్టు మిషన్ ను రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితం ఇచ్చారు. ఇదే రోజున ప్రపంచ దర్జీ కళా దినోత్సవం (టైలర్స్ డే)జరుపుకుంటారు. ఈ సందర్భంగా మేర సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జటగిరి శంకర దాసమయ్య దివ్య ఆశీస్సులతో టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ముఖ్యంగా మేర కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న కులవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ వృత్తి మీద ఆధారపడుతున్న పేద బలహీన వర్గాలకు ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా కులాలకు మాదిరిగానే చెందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు మా కులానికి కూడా వర్తింప చేసే విధంగా ఆలోచించాలని కోరారు. దర్జీ అంటే ఒకప్పుడు దర్జాగా బతికేవాడు కానీ ఇప్పుడు రెడీమేడ్ రావడం వల్ల ఆ పరిస్థితి లేదు కాబట్టి బీసీ-డీ నుండి బీసీ-ఏ కు మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా 258 జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, సంఘం, క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి, బొల్లం మల్లేశం, వేముండ్ల సుభాష్, పిఆర్ఓ, సంఘం కోశాధికారి కందుల సతీష్, క్లబ్ గౌరవ సభ్యులు గుర్రం సత్యనారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, ఉపాధ్యక్షులు మామిడి శెట్టి చిన్న కొండయ్య, మామిడి శెట్టి తిరుపతి, మామిడి శెట్టి పెద్ద కొండయ్య, కందుల మల్లేష్, కొత్తకొండ నగేష్, కొత్తకొండ కిష్టయ్య, రాపర్తి గంగాధర్, ఓదెల శ్రీనివాస్, ఓదెల రమేష్, ఓదెల సంతోష్, కొట్టూరి శ్రీనివాస్, కొట్టూరి వెంకటేశం, గట్ల మధుకర్, గట్ల అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని కృష్ణవేణి విద్యా సంస్థల్లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఆ విద్యాసంస్థల నిర్వాహకులు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి సర్ సివి.రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశం అని, ఆధునిక ప్రపంచంలో శాస్త్రసా ంకేతిక పరిజ్ఞానం లేకుండా మనం జీవితాన్ని ఊహించుకోలేమని అన్నారు. ప్రపంచాన్ని శాసిస్తూ, నడిపించే శక్తిగా సైన్స్ కీలకపాత్ర పోషిస్తోందని, సైన్స్ అద్భుతతను, దాని ప్రభావాన్ని అందరికీ తెలియజేయ డంలో 'నేషనల్ సైన్స్ డే' ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రఖ్యాత "రామన్ ఎఫెక్ట్" ను కనుగొనడం జరిగిందని, ఇట్టి పరిశోధనకు గాను గౌరవ సూచకంగా భారత ప్రభుత్వం 1987 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే ను జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. సైన్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి, కృష్ణవేణి విద్యాసంస్థల విద్యార్థులు చేసిన ప్రయోగాత్మక మైన ప్రయోగాలను వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన మంకీ గన్, ఎల్ఈడి బల్బ్ తయారీ ప్రత్యేకతను చాటుకుంది.

## పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవీ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.శోభన్ రావు అన్నారు. 41 సంవత్సరాల రెండు నెలల సర్వీస్ పూర్తి చేసుకుని 61 సంవత్సరాల వయస్సు పూర్తితో పదవీ విరమణ పొందుతున్న కలవచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉపాధ్యాయులు జక్కు సత్యనారాయణమూర్తి ని పాఠశాల ఆవరణలో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ శోభన్ రావు, సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు, పుర ప్రముఖులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలగాని శ్రీధర్ చేనేత కండువా కప్పి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్టులకు ఇంటి నివాస స్థలాలు మంజూరు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో పనిచేసే జర్నలిస్టులకు ఇంటి నివాస స్థలాలు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ప్రతినిత్యం జరిగేటటువంటి విషయాలను ప్రజలలోకి తీసుకువెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్, ఎండి. జబ్బర్ ఖాన్, గాదె బాలు, దండే కృష్ణ, మల్యాల సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ పాఠశాల వర్షకోత్సవం

**సూర్య ధర్మారం**




ధర్మారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం నాడు పాఠశాల ఆవరణలో వార్షికమహెూత్సవం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడుకోలు కార్యక్రమాన్ని గణంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ m మాట్లాడుతూ విద్యార్థులందరూ పరీక్ష సమయం లో చాలా ఒత్తిడికి గురి అవుతు న్నారు,ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి మరియు ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమయం లో వాళ్ళ భవిష్యత్తు లో తీసుకునే నిర్ణయాల వల్ల దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రావాలని, ఇంటర్ మరియు పదవతరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ధర్మారం ఆదర్శ పాఠశాల పేరుని మంచి స్థాయిలో నిలపాలని విద్యార్థు లందరికీ మోటివేషన్ సందేశాలను ఇచ్చారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమం లోఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో టైలర్స్ డే వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28 న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే జరుపుకుంటారన్నారు. టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మగౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న టైలరింగ్ చేసే వృత్తిపరంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూట్ల శ్రీహరి, క్యాషియర్ వొడ్నాల రమేష్, యూనియన్ సభ్యులు వొడ్నాల రాజయ్య, రావుల శ్రీనివాస్, వొడ్నాల గట్టు స్వామి, రాయబారపు రాజయ్య, సొమ రాజయ్య, ఉమ్మాల సదయ్య, గాజుల సూరయ్య, గోలి శ్రీకాంత్, పాసికంటి రవీందర్, రవీందర్, తిప్పనవేన కొమురయ్య పాల్గొన్నారు.

## ప్రజల స్వేచ్ఛ వాతావరణం కు భగ్నం కలిగిస్తే కఠిన చర్యలు

### -ఆర్ఐ గడ్డం రవి శంకర్, ఎస్ఐ అహ్మదుల్లా

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజల స్వేచ్ఛ వాతావరణం కు ఆటంకం కల్పిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని రామగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం రవి శంకర్, గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ అహ్మదుల్ల అన్నారు. శుక్రవారం రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామంలో తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో సివిల్ రైట్స్ డే ను నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు అనేక హక్కులు కల్పించిం దన్నారు. ఆ హక్కులను ఎవరైనా ఆటంకపరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు విధించే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. గతంలో గ్రామాల్లో అంటరానితనం ఉండేదని,హెూటల్ లో రెండు గ్లాసుల విధానం ఉండేదని, ఇంకా అనేక రకాల ఇబ్బందులకు గ్రామాల్లో గురి చేసే వారిని ఆయన అన్నారు. ప్రస్తుతం అటువంటి చర్యలు ఎక్కడ కానా రావడం లేదని, ఎక్కడైనా ఇటువంటి చర్యలు కానవస్తే పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎస్.యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అభివృద్ధి సాంకేతికత తోనే సాధ్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సహజ వనరులను వినియోగించుకుంటూ ప్రపంచం అభివృద్ధి మార్గంలో ప్రయాణిం చాలంటే సాంకేతికత లోనే సాధ్యమని పలు వురు వక్తలు వ్యాఖ్యానించారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలించి పరిశోధనల దిశగా విద్యార్థులు అడుగు వేయాలని వారు సూచించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్విజ్, రంగోళి, ఉపన్యాస పోటీలు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి సతీమణి డా.మమత రెడ్డి ఎంపిక చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, రామగిరి ఎస్సై దివ్య, ప్రముఖ పిల్లల వైద్యులు డా.ప్రణీత్, పాఠశాల పిఈటి తిరుపతి, సైన్స్ విభాగం ఉపాధ్యాయులు కౌండన్య, అనిత, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల గెలుపే ప్రధానంగా పనిచేస్తా

## - ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



తాను ఎమ్మెల్యేగా గెలిచేందుకు కష్టపడిన ప్రతి కార్యకర్త ముఖ్యమని, రాబోయే ఎన్నికల్లో వారి గెలుపే ప్రధానంగా పనిచేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కేసి క్యాంపు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారిని నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదే లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని మరోసారి ప్రజల ముందు ఉంచేందుకు ప్రతి ఒక్కరు చర్చ జరపాలన్నారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారి ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. నియోజకవర్గంలోని ఏ కార్యకర్త అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని అన్నారు. కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను ఫోన్ లో సంప్రదిస్తే వారి సమస్యను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే నేనొక్కడినే కాదు నా గెలుపుకు కృషి చేసిన మీరు కూడా ఎమ్మెల్యే లే అని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరిని కలుపుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో విజ్ఞాన పరిశోధనా ప్రదర్శన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

సి.వి. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం మరియు సైన్స్ సంబంధిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు, కరెస్పాండెంట్ బి. విజయలక్ష్మి సి.వి. రామన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించగా విద్యార్థుల బృందం రామన్ ఎఫెక్ట్ కు కృతజ్ఞతగా బృందగానాన్ని ఆలపించారు. విద్యార్థులు విజ్ఞాన పరిశోధనా సంబంధిత ప్రాజెక్టులను వేదికపై ప్రదర్శించగా అందులో %ూాఎఱఅ తీుఱఅ ఖుఱుతీవఱవం, వీఎుశ్రీ ఎవ్వవఙశీతీ%, వాన నీటిని వృధా చేయకుండా వాటితో ఇంటి అవసరాలను తీర్చుకునే విధానం, సులభమైన వ్యవసాయ పద్ధతులు, %టబ్బతీఅఱ్అష్ తీుఱం-జాశీతీ% మొదలైన వాటి గురించి ఆకట్టుకునేలా విద్యార్థులు వివరించారు. పలువురు విద్యార్థులు సైన్స్ గురించి, రామన్ ఎఫెక్ట్ గురించి చక్కగా వివరించారు. సైన్స్ సంబంధిత ఉపాధ్యాయులు ప్రదీప్, కే. శిరీష సైన్స్ నేషనల్ థీమ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలో చంద్రయాన్ గురించి, వారి శ్రమను గురించి ప్రదర్శించారు. పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు మాట్లాడుతూ మన జీవితంలో సైన్స్ ఒక భాగమని, ప్రతి క్షణం సైన్స్ తోనే జీవితం ముడిపడి ఉంటుందని, అది విద్యార్థులు గమనించాలని




తెలియచేశారు. ఎంతో మంది శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితాలే నేడు మన సుఖమయ జీవనానికి ఆధారమని, %ూఅాూ% సంస్థలోని శాస్త్రవేత్తలు సదా అభినందనీయులని, వారి పరిశోధనల ఫలితమే నేడు మన దేశం ఒక గొప్ప స్థానంలో నిలబడిందని విద్యార్థులకు తెలియచేశారు. విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయ బృందానికి తన అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు తన ప్రశంసలు తెలియచేశారు.

# గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

## - నేటి ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరండి

## - ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రి

**సూర్య, కరీంనగర్ టౌన్**

నేటి ఏఐ ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలని, శనివారం 10గంటలకు దారుస్సలామ్ లో ఉండేట్లుగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు పాషా ఖాద్రి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మీలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎంపార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శిస్తారని, ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు యునూస్, సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఖాలేద్, ఫహీం, షాకిర్ నవ్వీ, అబ్దుల్లా ఖాన్, షకీలోద్దీన్, తబ్రేజ్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్ కు ఆరు నెలల జైలు శిక్ష..

**సూర్య, గంభీరావుపేట**



అటో అతి వేగంగా నడిపి చిన్నారి మృతికి కారణమైన అటో డ్రైవర్ కి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.4100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అదనపు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కావేటి సృజన శుక్రవారం తీర్పు వెల్లడించారు. గంభీరావుపేట ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... 29 జూన్ 2016 న గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన చిన్నారి గుగులోతు సంజన(7) తన ఇంటి ఎదుట నిలబడి వుండగా గంభీరావుపేటకి చెందిన అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ అతి వేగంగా వచ్చి చిన్నారి సంజన ను ఢీకొట్టడంతో మరణించింది.. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ ను రిమాండ్ కు తరలించారు. కోర్టులో పి.పి. సతీశ్ గౌడ్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక నగరంలోని పారమిత పాఠశాలల్లో ప్రముఖ విజ్ఞానశాస్త్ర వేత్త సర్ సి.వి.రామన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ శాస్త్రవేత్తల వేషధారణ లో నిర్వహించిన ప్రదర్శన మరియు జల వనరులను పొదుపుగా ఎలా వాడుకోవాలి, థామస్ అల్వా ఎడిసన్ జీవిత చరిత్ర పై చేసిన నాటిక లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన దూరదర్శిని పరికరం, వివిధ రకాల డ్రోన్ లు, చంద్రయాన్-3 మాడల్, హైడ్రాలిక్ బ్రేక్, విశ్వశక్తి పాలపుంతల గురించి చేసిన పరిశోధనలు పలువురిని ఆలోచింపచేశాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకొని,ప్రతి విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలు చేయాలని, శాస్త్రవేత్తల ఆవిష్కరణల గురించి విజ్ఞాన సముపార్జన చేసి ప్రతీ ఒక్క విద్యార్థి సొంత ఆవిష్కరణలను రూపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్ గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్త లు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరా జాన్సన్లో ఘనంగా సైన్స్ ఫోర్టిపై ఫెస్ట్ వేడుకలు

**సూర్య , కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి,పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి %తే% జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థిని విద్యార్థులు సమయాన్ని తెలిపే నృత్యాన్ని ప్రదర్శించి కార్యక్రమానికి అతిథులనీ ఆహ్వానించారు. ముందుగా జైపాల్ రెడ్డి చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు రిబ్బన్ కట్ చేసి విద్యార్థులు చేసిన ప్రదర్శనలని వాటి పరికల్పనలను వీక్షించారు. ఇందులో బాగంగా విద్యార్థులు మానవునిలోని శరీర బాగాలను అవి పనిచేసే విదానాన్ని ఎకో ఫ్రెండ్లీ హౌస్", ప్లాంట్ సెల్, ఎనిమల్ సెల్, మానవ హృదయం, మైక్రో పరిధి సోలార్ ఇరిగేషన్, బ్లడ్ సర్కులేషన్, ఆర్గానిక్ ఫామింగ్ ఇలా మొదలైనా రకాల నమూనాలకు వాటి పరికల్పనలని ప్రదర్శించారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయ బందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరిక్రిష్ణ,జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కోరా జాన్సన్ విద్యార్థులు ఇలాంటి నమూనాలను ప్రదర్శించి వారికి విజ్ఞాన శాస్త్రం పై ఉన్న మక్కువను ప్రదర్శించారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రదర్శనలు "పిల్లల్లోని ప్రతిభాపాటవాలని చదువు పట్ల శ్రద్దని కనబరుస్తుందని పేర్కొన్నారు.కోరా జాన్సన్ పాటశాల విద్యార్థుల విద్యార్థులకి శుభకాంక్షలు తెలియజేసారు.ఇందులో బాగ%శ%గ పదవ తరగతి విద్యార్థులు టీచర్స్ని సన్మానం చేసారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సైన్సు నమూనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..**

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో వివిధ గుణాత్మక ప్రదర్శనలు చేయించి మూఢనమ్మకాలపై శాస్త్రపరమైన అవగాహన పెంచేలా వివరించారు. సైన్స్ పై పీజీ పోటీలు నిర్వహించే విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులు రమ శ్రీకాంత్ రెడ్డి రాజయ్య లతా మల్లికార్జున్ శివ కుమారస్వామి బాలకిషన్ బాలరాజు నాగరాజు నజీనా బేగం మధుసూదన్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**- ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో..**

మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవేడుకలు యువిక 2025 పేరుతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 190 రకాల సైన్స్ నమూనాలు తయారు చేసి వారి సృజనాత్మకతను చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని,,ఆలోచన శక్తిని పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు హరికిషన్, దేవరాజు, పద్మజ, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు అబ్బాడి రాజిరెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**



జిల్లెల్ల గ్రామానికి చెందిన అబ్బాడి రాజు రెడ్డి అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్నాడని రెవెన్యూ అధికారులు కేసు పెట్టగా జైలుకు వెళ్లి బెయిల్‌పై తిరిగి రాగా బిఆర్ఎస్ నాయకులు రైతు రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,సానుభూతిపరులపై ప్రభుత్వ అధికారులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని, అబ్బాడి రాజిరెడ్డికి వారసత్వంగా వచ్చిన 30 గుంటలు లావని పట్టా భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడని, ఆ భూమిని అక్రమంగా పొందాడని ఆరోపిస్తూ కేసు పెట్టి జైలుకు పంపడం అన్యాయమని అన్నారు. అనంతరం జిల్లా నాయకులు బల్లి రామ్మోహన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్న వారిని కాంగ్రెస్ నాయకులు కక్షగట్టి కేసులు బనాయిస్తున్నారని, చట్టపరంగా గత 30 సంవత్సరాలుగా కాస్తు చేసుకుంటూ పట్టా పొందిన రాజి రెడ్డి వ్యవసాయ భూమి వెంటనే ఆన్లైన్లో తిరిగి పునరుద్ధించాలని, అక్రమంగా కేసులు బనాయించి నిరుపేద రైతును అధికారులు జైలుకు పంపించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు, పిఎసిఎస్ చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచులు మాట్ల మధు, వేణుగోపాలరావు, కొయ్యడ రమేష్, నాయకులు సురభి నవీన్ రావు, రవీందర్ రావ్, అంకారపు రవి, మిరాల భాస్కర్ యాదవ్, మాజీ ప్యాక్స్ చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు, అఫ్రోజ్, అమర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షునిగా వెంగళ శ్రీనివాస్

**సూర్య తంగళ్ళపల్లి**



తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 నూతన పాలక వర్గాన్ని వర్కింగ్ జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా వెంగళ శ్రీనివాస్ (సాక్షి), ఉపాధ్యక్షులుగా గాదగోని సాగర్(బలగం టీవీ), ప్రధాన కార్యదర్శిగా జలగం అనిల్ రావు(సూర్య), కోశాధికారిగా కలకుంట్ల శ్రీనాథ్ రావు (తెలంగాణ పత్రిక), సహాయ కార్యదర్శిగా రెడ్డి మల్ల దేవరాజు(అక్షర గెలుపు), సాంస్కృతిక కార్యదర్శిగా మామిడి శెట్టి దినేష్(విజయ క్రాంతి)లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, దేవేందర్,రెడ్డి రాజశేఖర్,రాకేష్ పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలి

**సూర్య, హుజురాబాద్:**



రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని టాప్ర జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్ 2024 నుండి ఇప్పటి వరకు పదవి విరమణ పొందినటు వంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు విరమణ సందర్భంగా చెల్లించవలసినటువంటి గ్రాట్యుటీ కమ్యూటేషన్, వాల్యూ ఆఫ్ పెన్షన్, జిపిఎఫ్, ఇతర బెనిఫిట్స్ చెల్లించలేదని అన్నారు. చెల్లింపులు లేకపోవడంతో పెన్షనర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉండడం వల్ల పెన్షనర్స్‌ను మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, దీంతో చాలా మంది పెన్షనర్లు ఒత్తిడితో మరణిస్తున్నారని అన్నారు. పెన్షనర్లను మానసికంగా ఇబ్బంది పెడుతూ వారి మరణానికి కారణమైన ప్రభుత్వ తీరు సరికాదని, వెంటనే మార్చుకోవాలని అన్నారు. జూలై 2023 నుండి అమలు చేయాల్సిన నూతన పిఆర్సీ ని ఇప్పటి వరకు నివేదిక తెప్పించుకోకుండా వాయిదా వేయడం సరికాదని, నూతన పిఆర్సీ ని ప్రకటిస్తూ జూలై 2023 నుండి వెంటనే అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను సత్వరమే మంజూరు చేయాలని ఆయన కోరారు.

## జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు రఘు ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**



త్వరలో హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో జరిగే జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు హుజురాబాద్ మండలం చెల్పూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు ఎంపికయ్యారు. కాగా ఇటీవల హైదరాబాద్ లోని జింకాన గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ లో వంతడుపుల రఘు, 35౦ సంవత్సరాల విభాగంలో పాల్గొని హైమర్ త్రోలో బంగారు పతకం, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానంలో వెండి పతకం, షాట్ పుట్ లో వెండి పతకం సాధించారు. బహుళ పథకాలు సాధించిన రఘు సుప్రీం కోర్టు న్యాయవాది గీతా చౌదరి,తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామారావులతో పథకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తను సాధించిన పథకాలు తన గురువు ఎంఆర్ ఖాన్ సార్‌కి అంకితమని, తనను ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ప్రభుకు కృతజ్ఞతలు తెలిపారు. రఘు పథకాలు సాధించడం పట్ల పలువురు క్రీడాకారులు ఆయన అభినందించారు.

## సైన్స్ ద్వారా విద్యార్థులకు శాస్త్రియ దృక్పథం పెంపొందుతుంది

**సూర్య,కరీంనగర్ ప్రతినిధి**



వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ రాయికల్ మండలం సైదాపూర్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ సైన్స్ టీచర్ ఆరెల్లి పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన శాస్త్రీయ ప్రయోగాలు ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు వీక్షించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ సందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాలని పెంపొందించే విధంగా క్విజ్ పోటీ నిర్వహించారు.

## విద్యార్థుల సృజనాత్మాకత వెలికి తీయడం సైన్స్

**సూర్య గంగాధర**



విద్యార్థుల సృజనాత్మాకత వెలికి తీయడమే సైన్స్ అని విన్నర్ ఎడ్జి అధినేత మల్లయ్య అన్నారు.మధుర నగర్ లోని సాయి విన్నర్స్ఎడ్జి హై స్కూల్ లో జరిగిన నేషనల్ సైన్స్ డే సందర్భంగా పిల్లలు వారి వారి సైన్సు ప్రాజెక్టులు అద్భుతంగా ప్రదర్శించారు ఇందులో ఈరోజు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ ప్రాజెక్టులలో భాగంగా ఏడవ తరగతి విద్యార్థి పాఠశాల కరస్పాండెంట్ మల్లయ్య గారికి రక్త నమూనా చేయడం చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులు చేయడానికి సహకరించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కరెస్పాండంట్ మల్లయ్య గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జగిత్యాల జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షుని గా ఊటూరి ప్రదీప్, జనరల్ సెక్రటరీగా మన్నె భాస్కర్, కోశాధి కారిగా గా గొల్లపల్లి శ్రీధర్,జాయింట్ సెక్రటరీగా పుల్లూరి దేవయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎల్ పి జి డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి హరికృష్ణ రావు, జనరల్ సెక్రటరీ హరిచరణ్ రావు,పెద్దపల్లి జిల్లా ఎల్ పి జి డీలర్ల సంఘం అధ్యక్షులు తిరుకోవెల ప్రవీణ్ కుమార్, రామ్ రెడ్డి, కొండపల్లి సతీష్ లకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఓపెన్ డే నిర్వహించారు. ఇందులో నాన్ సైన్స్ విభాగం విద్యార్థులకు ల్యాబ్ లలోని స్పెసిమెన్ లు,వివిధ మోడల్స్,ల్యాబ్ ఆపరేటర్స్ తదితర వాటిని ప్రదర్శించి విజ్ఞానం సూత్రాలను వివరించారు. కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ నిర్వహించి విజేతలను అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ జి.చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రామన్ ఎఫెక్ట్ గురించి వివరిస్తూ,సైంటిఫిక్ టెంపర్ పెంపొందించుకోవాలని, అలాగే నేడు వేగంగా అభివృద్ధి జరుగుతున్న వైజ్ఞానిక ప్రగతిని తెలుసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో నీరజ, వాసవి, సుజాత, శ్రీలత, సత్యం,నరేష్, లక్ష్మణ్, గీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య (రెనే హాస్పిటల్) శిబిరంనకు విశేష స్పందన

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మంగలి శంకర్ మసాజ్ సెంటర్‌లో రెనె హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి రేనా ఎమర్జెన్సీ & క్రిటికల్ కేర్ సెంటర్ కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం నకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్లు అజయ్ క్రిష్ణ,షేక్ సమీర్, నాయకులు కొల్లూరు వేణు, ఉత్కం సాయ గౌడ్,కాటిపెల్లి గంగారెడ్డి, ఆర్ఎంపీ వైద్యులు,గ్రామ నాయకులు,యువకులు,రేనా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్ ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశంలో సైన్స్ శాస్త్రానికి సి.వి రామన్ చేసిన సేవలు చాలా చారిత్రాత్మకకమైనవి మన దేశానికి అన్ని రంగాలలో గుర్తింపు తెచ్చే విధంగా కృషిచేసి ఎనలేని కీర్తిని భారతదేశానికి అందించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ జెన్ నెక్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడులకు ముఖ్య అతిధిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.సి.వి రామన్ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని, వారి చిన్ననాటి నుండి సైన్స్ శాస్త్రంలో నిర్విరామంగా కృషిచేశారని, సైన్స్లో అనేక విషయాలను కనుగొన్నారు అని గుర్తుచేశారు సైన్స్ శాస్త్రంలో మక్కువ పెంచుకొని అనేక అద్భుతాలను సృష్టించి ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని గుర్తుచేస్తూ వారిని అనుసరించి విద్యార్థులందరు ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించుకొని సైన్స్‌లో పట్టుసాధించి



నూతన ఆవిష్కరణకు సిద్ధం కావాలని సూచించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ లో నిష్ణాతులై అందులో కొత్త విషయాలు కనుగొని ప్రపంచ అభివృద్ధికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.సి.వి రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ గుర్తింపబడినటువంటి రోజున మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని చాలా వేడుకగా అట్టహాసంగా వివిధ రకాల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. సర్ సి.వి రామన్ ప్రత్యేకమైనటువంటి పథకాల రూపొందించడమే కాకుండా వాటిని అమలు పరిచే విధానాలను చాలా చక్కగా తెలియపరుస్తూ విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, కొత్త విషయాలు తెలుసుకొని సమాజాభివృద్ధికి బాసరగా నిలవాలని వారు గుర్తు చేశారు. పలు నమూనాలు చాలా ఆలోచింప చేయడమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించాలని వారు చెప్పారు ప్రత్యేకంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్స్ సాగు విధానాలు సోలార్ సిస్టం మైక్రోస్కోప్ రక్తనమూనా పరిశీలన హైగ్రాలిక్ లిఫ్ట్ తదితర అద్భుత ఆవిష్కరణ ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క మేథోసంపత్తిని చాటారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 పైగా నమూనాలను ప్రదర్శించి విద్యార్థులు వారి యొక్క ఆసక్తిని కనబరుస్తూ సర్ సి.వి రామన్ గారికి గొప్ప నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు.

# హక్కుల సాధన కోసం పద్మశాలి మహాసభలు...

**- అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పద్మశాలీల సమస్యలు హక్కుల సాధన కోసం పద్మశాలి మహాసభలు ఏర్పాటు చేయడం జరిగిందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామార్తపు మురళి అన్నారు. కరీంనగర్ పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ భవన్లో జిల్లా స్థాయి పద్మశాలి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు మిర్చి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పద్మశాలీలు చట్టసభల్లో రాణించేందుకు మహాసభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 17వ అఖిలభారత పద్మశాలి మహాసభతో పాటు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను హైదరాబాదులోని పద్మశాలి భవన్ నారాయణగూడలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్చి 9న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో లక్ష మందితో పద్మశాలి మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మీ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి



కులస్తులు కదిరి రావాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతం చేయాలని స్థానిక సంస్థలలో పద్మశాలి బలోపితం కోసం మహాసభలు ఎంతో దోహదపడుతుందన్నారు. బీసీ కులగణన ద్వారా పద్మశాలిలో చైతన్యం ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారని ప్రభుత్వం అధికారికంగా పేర్కొనడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 5వ స్థానంలో లోపు పద్మశాలీలు ఉండడం అభినందనీయమన్నారు.మహాసభల అనంతరం పద్మశాలి భరోసా కార్యక్రమాన్ని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 10 లక్షల మందితో గ్రూపును ఏర్పాటు చేసి పది రూపాయల చొప్పున పద్మశాలి జమచేసి బ్యాంక్ అకౌంట్కు తీయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుపేద పద్మశాలి కులస్తులను చేయూతను అందించేందుకు పద్మశాలి భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పరిస్థితులలో పద్మశాలి కుటుంబానికి పరిరక్షణ రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం పద్మశాలి మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీరాములు, రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణ హరి, కోశాధికారి అల్లభద్రయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, యువజన సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, చొప్పరి జయశ్రీ, మంచికట్ల కోటేశ్వర్, గడ్డం వెంకటేశం, చేరాల మల్లికార్జున్ దేవ్, వోడ్నాల రవీందర్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, దీకొండ లక్ష్మీనారాయణ, మెతుకు కృష్ణ చైతన్య, వంగర రవీందర్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

**అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు**

# జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమైన ప్రదర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు విద్యతోపాటు పలు పోటీ పరీక్షల నుంచి విస్తృత్తంగా అవగాహన కల్పించాలని, వాటి ఆధారంగానే గుర్తింపు పొందుతారని, విజయాలను సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రముఖ దినపత్రిక వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అత్యుత్తమ ప్రదర్శనతో పాటు ద్వీతీయ బహుమతులు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పలు ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించాలని, అందులో పాల్గొనేందుకు ప్రోత్సాహం



అందించాలని తద్వారా చాలా అనుభవం పొందుతారని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశనుండే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మరియు పోటీ పరీక్షలకు హాజరై ప్రాతినిధ్యం వహించి పలు విజయాలను నమోదు చేయాలని కోరారు. నేడు చాలా మంది విద్యార్థులకు పలు అంశాల గురించి అవగాహనలేమితో ఎంతో కోల్పోతున్నారని మరియు విజయాన్ని సునాయాసంగా సాధించలేకపోతున్నారని అభిప్రాయపడుతూ విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలగురించి తెలియజేయడానికై మరియు అందులో పాల్గొనటానికై పాఠశాల ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తూ బహుమతులను అందజేయడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలో నేడు జిల్లా కేంద్రంలో నిర్వహింబడిన ఆజిల్లాస్థాయి ఉపన్యాస పోటీలలో శ్రీజన్ రెడ్డి, 9వ తరగతి, ద్వితీయ బహుమతి గెలుపొందాడని, కె. విక్రాంత్, 9వ తరగతి, జిల్లాస్థాయి క్వీజ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుపొందాడని హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించి సమాజంలో అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికలు ముగిసిన తరువాత బైంసా నుంచి బ్యాలెట్ బాక్సులు, సిబ్బందితో కరీంనగర్ వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉన్నతమైన చికిత్సను అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రమాధ బాధితులకు అండగా ఉంటానని ఆయన వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలి

**- ఎస్ ఐ గొల్లపల్లి అనూష**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీక్రిష్ణవేణి పాఠశాలలో నేషనల్ సైన్స్ డే పురస్కరించుకుని సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భం గా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ అనూష మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫేర్ గురింది వివరించారు.సైన్స్ ఫేర్ సందర్భంగా విద్యార్థులు రకరకాల పని భవణాలను తయారు చేసారు. తదనంతరం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు సాంబరాజు,ఇంచార్జ్ మేడి శంభయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేం

**- ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల, విశ్వశాంతి ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ రకరకాల సైన్స్ పరికరాలను తయారు చేసి,పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో వాటి యొక్క పనిచేయు విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు బాలే శేఖర్,మచ్చ గంగాధర్, జె.వేణుగోపాల రావు మాట్లాడుతూ ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని అన్నిటికీ ఆధారం సైన్స్ రంగమేనని వారు తెలిపారు.సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందేనని, నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేమని,ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది,నడిపిస్తున్నది సైన్స్ మాత్రమేనని వారు అన్నారు. భౌతిక శాస్త్రంలో సర్ సి.వి.రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, దేశంలోని విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేయడం కొత్త ప్రయోగాల వైపు వాళ్లను ప్రేరేపించడం,సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించడం సైన్స్ దినోత్సవ ప్రత్యేకత అని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల పిల్లల వైద్య నిపుణులు శశికాంత్ రెడ్డి,ఆయా పాఠశాలల డైరెక్టర్లు బాలే నిఖిల్ కుమార్,మచ్చ లలిత,విద్యాన్వేష్, తిరుపతిరావు,ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,షారు,సంజన,ఇందుజ,రజిత,శృతి,మమత,స్రవంతి, మనీషా, అపర్ణ,శ్రీజ,రాజ్యలక్ష్మి,ప్రత్యూష ,మమత, జోష్ణ,శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**సూర్య, చొప్పదండి**



జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో పలు సైన్స్ కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఏ శాస్త్రవేత్త ఏ విషయాన్నీ కనిపెట్టాడో తెలుసుకోవాలని తద్వారా సమాజం అభివృద్ధి చెందిన విధానాన్ని అధ్యయనం చేయాలని కోరారు.మన దైనందిన జీవితంలో వాడుతున్న ప్రతి వస్తువు సైన్స్ ద్వారా మాత్రమే కనుగొనబడిందని తెలిపారు.